# ★ భాగస్వాములు ★

## భాస్కరం, ప్రభాకరం

"బాబూ! జట్కా కట్టనా?"

"........."

"బాబుగోరూ! జట్కా కట్టనా?"

".. ......."

"ఛీ! ఈ అయ్యాలంతా ఎంతోరురా! బండికట్టనా బాబూ అని గోలెడుతూంటే — ఒద్దని సెప్పడానికే టైంసేదురా! అప్పన్నే యిప్పుడెందుకో త్తిదీ యీళ్ళ కవసరం —" అంటూ జట్కావాడు, అప్పడు ఒక్కసారి ఎందుకో తెలియని బాధపడ్డాడు. నిజమే! అన్నిసార్లుబాబూ అని అరిచినా చివరికి 'ఒద్దు' అనేమాట వినే భాగ్యానికైనా నోచుకోని వారు ఎవరైనా అల్లా అనుకుంటారు

"ఒరే! ఒక బీడీ ఈరా! యెంకన్నా' పక్కనున్న వెంకన్నని అడక్కడక్క అదే మొదటిసారిగా అప్పన్న అడిగాడు.

"సేదురా!" అంటూ బీడీ పారేస్తూ వెంకన్న మెల్లిగా లేచాడు

"అరె! నిజంగా!" ఆశ్చర్యపోతూ అడిగాడు అప్పన్న

"నీతోడు!" వెంటనే ఆలోచించనక్కర్లేకుండా, తయారుగా ఉన్నమాటను అనేశాడు వెంకన్న.

తెరిచిన నోరు తెరిచినట్లే ఉంది అప్పన్నకు అంతకుముందే చూశాడాయె తను, వెంకన్న బీడీ కట్టలోంచి తీసుకు బీడీ కాల్చడం. అప్పటికప్పుడే లేదన్నాడు. దుంపతెగ! ఎంత అన్యాయం! లోకమంతే యింతేగామోసు. ఎన్నిసార్లో తనదగ్గర తీసుకున్నాడే వెంకన్న! అంతమాత్రం కృతజ్ఞతైనా లేకపోయిందా!


అప్పన్న లేచిన వేళావిశేషం ఏమిటోగాని ఆరోజు బేరమన్నమాటలేదు. పొద్దుట్నుంచి ఒక పేగొడవగా అడుగుతున్నాడందర్నీ కాని—ఎవ్వరూ ఎక్కలేదు తనబండీలో. ఎన్నిసార్లోఅనుకున్నాడు తను సింహాద్రి (గుర్రం)ని అడుగుదామని కాని మరుక్షణంలోనే ఏదో బేరం వస్తున్నట్లుండటం, రానడం జరిగింది దాని తరవాత మరిచిపోవడం జరిగింది

అప్పన్న ఎప్పుడైనా బేరాల్లేకపోతే సింహాద్రినిఅడుగుతాడు. "సింహాద్రప్పన్నా— కనికరం లేదా ఈయాళ" అని తన సింహాద్రి తలూపినప్పుడల్లా మంచిబేరం ఒకటో, రెండోకట్టేశేవాడు. దాంతో సరి సింహాద్రి గూడా, మంచిదే ఎప్పుడైనా అవసరం వస్తే తను వళ్లోంచి, పిక్కబలం చూపిస్తోంది. పేరుకి అప్పన్నబండీ ఛేషయినదే! కాని బేరానికిమాత్రం బరువైంది!

బీడీముక్క రామయ్యదగ్గర ఎరువుతీసుకు కాలుస్తూన్న అప్పన్నకి ఎదురుగా ఉన్న సింహాద్రినిమాసేప్పటకి ఆలోచన తట్టింది. బీడీ పారేసి సింహాద్రి చెవుదగ్గరికెళ్ళి, చేతులు జోడించి

"సింహాద్రప్పన్నా - కనికరం లేదా ఈయాళ" అన్నాడు మెల్లిగా. 'విన్నానోయ్' - అన్నట్టు వెంటనే తలూపింది సింహాద్రి. "భలేదొర! భలే" అంటూ అరిచాడు అప్పన్న, బేరం వస్తుందన్నసమ్మకం కుదిరి.

అల్లాకూర్చున్న అప్పన్నకి గంటసేపం

వెస్ట్‌మినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్. లండన్‌వారి తయారీ.

ఏజెంట్లు: ఓరియంటల్ మర్కెంటైల్ ఏజెన్సీ

99-ఏ. ఆర్మీనియన్ వీధి మద్రాసు.

భంలో ఆరుకనిపించింది చీకటిపడుతోంది బేరం ఏంలేదు. ఆంధ్రసిటీలో చీకటిపడ్డాక బేరాలే ఉండవు పోనీ అనుకుందామంటే అవి శలవలు! ఎప్పుడొస్తాడు టప్పన్న. సింహాద్రి చెప్పిందంతా అబద్ధమయిపోయింది బేరాలు లేకపోతే పాయె కూడబెటిన డబ్బేమైనా ఉందా అంటే అదీలేదు! రాత్రికి అప్పులడగాలాయె! ఆకోటు ఆసామీ ఓ దరిద్రుడు అప్పిమ్మంటే సాగదీయగా సాగదీయగా యిస్తాడు. ఏదో కొద్ది యింతచేసినా చివరికి ఆరాత్రంతా మర్నాడు పగలూ అంతా వుత్తిగా ఉండాలె! ఏం చేస్తాడు 'సింహాద్రప్పన్న యివ్వాళ్ల మోసం చేశాడు' అనుకునే ఉన్నట్లున్నాడు.

ఆరున్నరయ్యింది. యింక లాభంలేదనుకున్నాడు అప్పన్న. మనిషి ఎవడూ తిరగనైనాలేడు అవును! మొదటాట మొదలెట్టేస్తారు భోజనాలెట్టేస్తారు హోటల్లో- యింకేం లాభం. వెంకన్నతో బాటు ఆ యిద్దరూపోయారు యింకేం లాభం ఉంది.

సింహాద్రిని బండికట్టాడు మిగిలిన కాస్త గడ్డిబండిలో వేసి మెల్లంగా ఎక్కాడుబండిలోకి ఆకలేస్తోంది ఒక ప్రక్క గంటస్తంభంలో పావుతక్కువ ఏడు తన కేసుపు వస్తుందేమో అని భయపడ్డాడు అప్పన్న

"ఛా! ఛా!" అంటూ నడవటం యిష్టం లేని సింహాద్రిని నడిపిస్తున్నాడు గేటు దాటుతూంటే ఎవ్వరో ఒకమనిషి పరుగెత్తుకొస్తుండటం చూశాడు కోటు. అవ్వీ.. అన్నీ ఉన్నాయి

"బాబూ బండీగావాలా!"

"సైకిలురిక్షా ఉందాక్కడ?"

"లేదు బాబూ!"

"చచ్చానుఫో!"

"బండీ కడా బాబూ!"

"ఏం లాభమోయి జనతా కెళ్లాలి ఇంక మహాఉంటె పావుగంటుంది — నువ్వలా తీసికెళ్లగలవ్!"

"జనతాకాండీ?"

గుండె డక్కుడక్కుమంది అప్పన్నకి ఆయనేమో కంగారుపడుతున్నాడు యివ్వీనా సేప్పటికి సింహాద్రి జ్ఞాపకమొచ్చాడు మనసులో దణ్ణంపెట్టుకున్నాడు బండి కాస్త ఆలస్యంగావస్తే బావుణ్ణనుకున్నాడు.

"రండి బాబూ!"

"నువ్వేం తీసుకెళ్తావోయ్!"

"తీసికెళ్లి బండికందిచ్చే పూచీ నాది బాబూ!"

"ఎంతచ్చుకుంటావ్!"

"మీదయ, రండీ-ఆలస్యమయిపోతోంది!"

"అంగుతుందంటావా!"

"ఆ! ఎక్కండి!"

అప్పన్నదిగి సింహాద్రి దగ్గిరికెళ్లి, చేతులతో దణ్ణంపెట్టె.

"రక్షించు సింహాద్రి - నిన్నే నమ్మానుబాగా పరుగేస్తావా?" అని ఎక్కాడు

ఒక్క ఛురకవేశాడు సింహాద్రిని - అదే మొదలుపెట్టంది పరుగు; అప్పన్నని బాగా అర్థం చేసుకున్నట్లు; అప్పన్న అవసరం తెలుసుకున్నట్లు; తాను చేయవలసిందంతా చేసేశేట్లు.

రోడ్డు మెల్లగా కొండమీదికిపోయిగాని, కొండ దిగదు అన్ని బళ్లు ఆచోట నడుస్తాయి, నడిపిస్తాయి కాని సింహాద్రి మాత్రం పరుగెత్తాడు. అంగ అంగ కొంత దాటని దూరాన్ని లాగేస్తోంది ఆగనన్నట్లుగా పరుగెడుతున్నాడు సింహాద్రి

"ఏడుకి ఐదునిముషాలు తక్కువ, ఏడు ఐదుకి బండి - పరుగెత్తాలి - లేకపోతే అందుకోం!" అన్నాడు లోపలాయన

సింహాద్రికి కొంచెం కోపం వచ్చే ఉంటుంది. కాని అది అధికారిమీద అభిమానమై కూర్చుంది వెంటనే వేగం హెచ్చించింది

అప్పన్నమాత్రం కళ్ళాన్ని పట్టుకూర్చున్నాడు - సింహాద్రికి అప్పన్న మీదే దృష్టంతా! ఆ బండీ అందుతే ఆ అయ్య ఎంత సంతోషిస్తాడు - అనే తప్ప వేరే ఆలోచనే పోవటంలేదు

దూరంగా రైలుకూత విన్పించింది - ఒక్కసారి అప్పన్న గుండెల్లో జనతా పరుగెత్తింది

"బాబూ టయమెంతైంది?"

"ఇంకా మూడు నిముషాలుంది!"

అమ్మ బాబోయ్ అన్న అరుపు లోపలే అరుచుకున్నాడు. "సింహాద్రీ" అని అప్పన్న గట్టిగా అరిచాడు. సింహాద్రి వేగం వ్రరిగా ఎక్కువైంది

అప్పన్న మనస్సు సింహాద్రికి, సింహద్రి మనసు అప్పన్నకి, అప్పన్నదీ సింహాద్రి మనసులు రెండూ సింహాద్రప్పన్నకే తెలుసు.

రైలుస్టేషన్ వచ్చింది - జనతా కన్పించలేదు బయటనుంచి - అప్పన్న కంగారు ఎక్కువైంది.

"బాబూ రైలుందా స్టేషనులో!" అనడిగాడు ప్రక్కనుంచి వెళ్లే పోర్టరుని.

"బిగిలూదాడు పోద్ది!"

"బాబుగోరూ పరుగెయ్యండి!"

వెంటనే ఆ సూటాయన జేబులో చెయ్యిపెట్టి, ఒక కాగితం అప్పన్నకిచ్చి "చాలా థాంక్స్ -బండి అందిందదే చాలు" అంటూ లోపలికి పరుగెత్తాడు, ఎంతో సంతోషంతో.

అప్పన్న దణ్ణంపెట్టాడా బాబుకి - కూడిచ్చినందుకా గోబుకి మెల్లిగా కళ్లు తెరిచేప్పటికి కూతగూసి రైలు బయల్దేరింది. ఆ బండి ఎక్కింటాడు, టైముంది, సరిగా బండి అందించాడు తాను; తనేమిటి తన సింహాద్రి. తన రాజా! తన తన అన్నీ.

"ఇగుగో నీ దిదిగో అప్పన్నా" అంటూ చేయిపిడికిలి విప్పాడు ఆశ్చర్యం. పది రూపాయలనోటు!

ఎగిరి గంతేశాడు అప్పన్న-"సింహాద్రీ" అని అరిచాడు కావిలించుకున్నాడు సంతోషం పట్టలేక

సింహాద్రి ఆయాసపడుతున్నాడు తన సింహాద్రికి గడ్డికొన్నాడు ఉలవలు కొన్నాడు తనకు బియ్యం కొనుక్కున్నాడు.

ఇంటికొచ్చి భోంచేస పడుకుంటూ

"సింహాద్రి అపన్న"ని "సిహాంద్రి'ని తల్చుకున్నాడు, తనక కూడెట్టనంగుకు

"సింహాద్ర" మాత్రం అప్పన్న పెటన ఉలవలు నవిలి మింగుతూ అప్పన్నను మూసి సంతోషించిం ఏవి పెట్టనంగుకు

అదె సింహాద్రికి, అప్పన్నకి ఉన్న సఖ్యం ★


నాగసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది మేహ, ధాతునష్టము, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

... ... ... రు 3-4 0 పోస్టేజి 15 అ.

బి. సి. ఏ & కంపెని "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి- నెల్లూరు జిల్లా.

